క్లుప్తంగా

నేడు కడ్తాల్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన

కడ్తాల్: మండల కేంద్రంలో సోమవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరుకానున్నట్లు సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిరాంనగర్ కాలనీలో రూ.35 లక్షలతో నిర్మించనున్న మిషన్‌భగీరథ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు, బీసీ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ, కడ్తాల్ నుంచి గుర్లకుంటతండా వరకు రూ.1కోటితో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన తదితర కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

ఇబ్రహీంపట్నం: కంటి వెలుగుపై ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధించి వార్డులవారీగా శిబిరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి చెందిన సబావత్ శ్రీను అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని విఠాయిపల్లి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.3వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాలయ్య, నాయకులు శ్రీదర్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

ఏసీపీ ఉమా మహేశ్వర్‌రావు



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ ఉమా మహేశ్వర్‌రావు

తుర్కయంజాల్: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ చేయవచ్చునని ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమా మహేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధి తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ సాయి టౌన్‌షిప్‌లో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్, కౌన్సిలర్ రేవల్లి హరిత, నాయకులు సామ భీం రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రేవల్లి యాదగిరి, ఒర్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సేవాసమితి నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయకులు

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ 'రెడ్డి సేవా సమితి' ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన జిల్లా సామాజిక సేవా సంఘం నాయకుడు ఎన్నం రాజేందర్‌రెడ్డి నియమితులైనారు. ఆదివారం రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమాన్ని కల్వకుర్తిలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గ రెడ్డి సేవా సమితి ఉపాధ్యక్షుడిగా ఎంపికై నట్లు రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని, నియోజకవర్గంలోని ప్రతి పేద రెడ్డి వర్గానికి చెందిన విద్యార్థులు చదువుకునేలా కృషి చేస్తానని రాజేందర్‌రెడ్డి తెలిపారు. రెడ్డి సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం రూరల్: పీఆర్‌టీయూ ఇబ్రహీంపట్నం మండల శాఖ క్యాలెండర్‌ను ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థులు రఘోత్తంరెడ్డి, చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి రాజు, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, యాదగిరిరెడ్డి, ప్రశాంత్, శ్రీను, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొహెడ ఎక్స్‌రోడ్డు సమీపంలో..



మంగళ్‌పల్లి రోడ్డుపై నిలిచిన నీరు

అడుగుకో గుంత

- సాగర్ రహదారి గుంతలమయం
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

నిత్యం రద్దీగా ఉండే నాగార్జున సాగర్ రహదారి అస్తవ్యస్థంగా తయారైంది. ఎక్కడ పడితే అక్కడే గుంతలు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి బొంగ్లూర్ వరకు రహదారి వెంట వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. పది కిలోమీటర్ల పరిధిలో 20కి పైగా పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

– ఇబ్రహీంపట్నం రూరల్



మంగళ్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద

పాఠశాల ప్రగతికి చేయూత



ఉపాధ్యాయులతో జెడ్పీహెచ్‌ఎస్ 1992-93 బ్యాచ్ విద్యార్థులు

- వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి
- ఘనంగా జెడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన 46 మంది పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఆదివారం ఉదయం తమ పిల్లా, పాపలు, కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ.. నాటి జ్ఞాపకాలు, మధురస్మృతులను నెమరువేసుకున్నారు. ఆనాటి తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆనాటి ఉపాధ్యాయులైన ఉపాధ్యాయ రాష్ట్ర సంఘం నాయకులు ఏపీ మల్లయ్య, రఘునందన్, కృష్ణయ్య, బాలబ్రహ్మ, అనంతరెడ్డి, రఘురాములు, బాలరాజును పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మన సంపాదనలో కొంత భాగం మనం చదివిన పాఠశాలాభివృద్ధికి కేటాయిద్దామన్నారు. పేద విద్యార్థుల చదువుకు చేయూతనందిస్తూ సమాజహితం కోసం ఖర్చు చేద్దామన్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు జిల్లా జర్నలిస్టు నాయకుడు దర్పుల శంకర్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, జంగయ్య, అంజన్‌రెడ్డి, శేఖర్, వెంకటేశు, పాండు, జైపాల్, భాస్కర్‌రెడ్డి, రమేష్, భాస్కరాచారి, భద్రప్ప, చంద్రమౌళి, కిషన్, తిరుపతిరెడ్డి, మీనాక్షి, పుష్ప, వరలక్ష్మి, అరుంధతి, చంద్రకళ, అరుణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి

తలకొండపల్లి: ఆమనగల్లు పట్టణంలో వ్యవసాయశాఖ ఏడీ, సబ్ ట్రెజరీ, ఏసీపీ పోలీస్, ఆర్డీఓ, తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దుగ్గపురం తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తలకొండపల్లి, ఆమనగల్లు, మండలాలు గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండేవని.. జిల్లాల పునర్విభజనలో బాగంగా ఈ మండలాలను రంగారెడ్డి జిల్లాలో కలిపారని తెలిపారు. దీంతో పైన పేర్కొనబడిన ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడంతో కందుకూర్, షాద్‌నగర్, కల్వకుర్తి తదితర పట్టణాలకు వెళ్లి పనులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని.. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యాలయాలను ఆమనగల్లులో ఏర్పాటు చేసినచో అన్ని మండలాలకు చేరువుగా ఉండి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రభుత్వ కార్యాలయాలను ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తాం

ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్‌రెడ్డి

మాడ్గుల: నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఫిరోజ్‌నగర్, గుడితండాలో ఆదివారం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. ఫిరోజ్‌నగర్ సర్పంచ్ కూకుట్ల వెంకటమ్మ, గ్రామస్తుల కోరిక మేరకు ప్రధాన రహదారిపై 300 మీటర్ల సీసీ రోడ్డును నిర్మాణం చేపడతామని, యువతకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్స్ అందజేస్తామని సుంకిరెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా గుడితండాలో అసంపూర్తిగా ఉన్న సీతమ్మవారి ఆలయ నిర్మాణం పనులు పూర్తిచేయిస్తామని, సీసీరోడ్డు నిర్మాణం, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర వైద్య సేవల కోసం కల్వకుర్తిలో 6, ఆమనగల్లులో 3 ఉచిత అంబులెన్స్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్‌లు వెంకటమ్మ, స్వప్నసురేశ్‌నాయక్, నాయకులు రాంలాల్, భాష, వార్డుసభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలకు సముచిత ప్రాధాన్యం

బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రెడ్డి



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

కడ్తాల్: యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలం చరికొండ పంచాయతీ పరిధిలోని బోయిన్‌గుట్టతండాలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తతో కలిసి ఆయన ప్రారంభించారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తోందని.. క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఉప సర్పంచ్ వినోద్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భీష్మాచారి, తిరుపతయ్య, సతీశ్, సుమన్, నాగిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీను, నరేశ్‌గౌడ్, శివ, నర్సింహ, అంజినాయక్, బాలాజీ శ్రీను, లోకేశ్, తదితరులు ఉన్నారు.

కడ్తాల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం..

కడ్తాల్: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కడ్తాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు నాయకులు భిక్షపతి, జగత్‌రెడ్డి, శ్రీను, రాంచందర్, దేవేందర్‌గౌడ్, హర్షవర్ధన్, అశోక్‌రెడ్డి, మహేశ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి



మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

హయత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లోని లోపాలను, అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూర్‌లో నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు అని చెప్పుకుని ఇంట్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని, పార్టీ సమావేశాలకు కూడా చాలామంది హాజరుకావడం లేదని డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, జెడ్పీటీసీ సభ్యులు బింగిదాసుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

మంచాల: బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలంలోని చెన్నారెడ్డిగూడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 20మంది మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొనిపోవడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో రామావత్ రాజు, దేవరాం, వంగాల సందీప్, మహేష్, జగదీష్, వినోద్, రాము, రమేష్, కిషన్, కళ్యాణ్, జంగయ్యతో పాటు మరో 9 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు వనపర్తి భద్రానాథ్ గుప్తా, నాయకులు వెంకటేష్, అనిల్, గోపాల్, శ్రీశైలం, శంకర్, సుధాకర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన కాలే చిన్నా ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమస్యను స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే సహకారంతో రూ.1లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరయింది. ఈ చెక్కును ఆదివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, చంద్రయాన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విజయ్‌గౌడ్, పవన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కందడి శ్రీరామ్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్

ఆమనగల్లు: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ ఆరోపించారు. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన ఆరోపించారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కందడి శ్రీరామ్ విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.3,800 కోట్లు విడుదల చేయాలని ఆయన కోరారు. విద్యార్థులకు సంబంధించి స్కాలర్‌షిప్‌లను ప్రతినెల విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని 300 గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని ఆయన కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు లండం మల్లేశ్, గోరటి భరత్, శివ, సురేశ్, శ్రీదర్, నరేశ్, శివాచారి, శంకర్, అంజి, తరుణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఇద్దరిపై కేసు నమోదు

తలకొండపల్లి: అనుమతులు లేకుండా మండలంలో ఇసుక అక్రమ రవాణా చేసినా క్రయ విక్రయాలు జరిపినా సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆదివారం ఎస్ఐ వెంకటేశుయాదవ్ హెచ్చరించారు. మండల పరిధిలోని జూలపల్లి శివారు ప్రాంతంలో ఇసుకను నింపుకొని రెండు ట్రాక్టర్లు వస్తున్నాయి. చంద్రధనలో హెడ్‌కానిస్టేబుల్ జయరాములునాయక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాడు. జూలపల్లి నుంచి వస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఆపి వివరాలు సేకరించారు. ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారని తెలుసుకొని రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

సర్పంచ్ జంగయ్య

మాడ్గుల: వైద్యవిద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో ఉంటూ సొంత ఊరివారికి వైద్యసేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. మండలంలోని ఆర్కపల్లిలో ఆదివారం హైదరాబాద్‌లోని ఓనస్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ జంగయ్య ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు యాచారం యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో సంబంధిత వైద్యులు, సిబ్బంది 256 మందికి డయాబెటిస్, వెన్నెముక, కీళ్లు, మోకాళ్లు, డిస్క్ సమస్యల వంటి రోగాలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిక్కుగౌడ్, వైద్యులు డా.శేఖర్, స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల పత్రిక ఆవిష్కరణ



నవరాత్రి ఉత్సవాల పత్రికను ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఇబ్రహీంపట్నం: శ్రీ శ్యామలా నవరాత్రుల ఉత్సవాల పత్రికను ఆదివారం నందివనపర్తిలోని జ్ఞానసరస్వతి ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్ఞానసరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సదా వెంకట్ మాట్లాడుతూ.. హిందూ సనాతన సంప్రదాయం ప్రకారం సంవత్సరంలో 4 నవరాత్రులు వస్తాయన్నారు. చైత్ర మాసంలో వసంత నవరాత్రులు, ఆషాఢ మాసంలో వారాహి నవరాత్రులు, ఆశ్వయుజ మాసంలో శారదా నవరాత్రులు, మాఘ మాసంలో శ్యామలా నవరాత్రులు వస్తాయన్నారు. శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులతో మొట్టమొదటిసారిగా శ్యామలా నవరాత్రి ఉత్సావాలను 2023 సంవత్సరం నుంచి నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఆలయంలో ఈనెల 22 నుంచి 30 వరకు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి పాటలు, భగవద్గీత శ్లోకాలు, వేమన, సుమతి శతకాల పద్యాలు, యోగా, కూచిపూడి నృత్యం, తబలా, ఢోలక్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్‌కు చెందిన రాఘవేంద్ర శర్మ, గణేశ్, వెంకట్‌రెడ్డి, రామనాథం, నిఖిల్, జలంధర్, శివకుమార్, రుద్రమ్మలు పాల్గొన్నారు.

లింగరావుపల్లి ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందుకుంటున్న గ్రామ కమిటీ సభ్యులు

తలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 11న బెంగుళూర్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లింగరావుపల్లి అధ్యక్షుడిగా కుమార్, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, రమేష్, ప్రధాన కార్యదర్శిగా సుఖేందర్, కార్యదర్శులుగా శ్రీకాంత్, శ్రీధర్, కోశాధికారిగా శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా విజయ్, చంద్రశేకర్, మహేష్, శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా సాయికిరణ్, మహేష్, గౌరవ సలహాదారులుగా శ్రీశైలం, ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ నిర్మాణ అధ్యక్షుడిగా భానుప్రకాశ్, అధ్యక్షుడిగా సన్నీ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.